

మారేడ్‌పల్లి: రెజిమెంటల్‌బజార్‌లో లాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీఎన్. నర్సింహ ముదిరాజ్, పార్టీ నాయకులు



కంటోన్మెంట్ నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్యనందిత, బీఆర్ఎ స్‌నాయకులు

# కంటోన్మెంట్‌లో..కారు జోరు

**ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత**

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, అక్టోబర్ 20: కంటోన్మెంట్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని ప్రజలకు కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత సూచించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకుని చూసుకున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేసేందుకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని నాలుగో వార్డు హరిజన బస్తీ, మాల బస్తీ, పెద్ద బస్తీ, సుబ్బారావు కాలనీ, విజయ నగర్ కాలనీల్లో స్థానిక బోర్డు మాజీ సభ్యురాలు నళినికిరణ్‌తో కలిసి అభ్యర్థి లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు లాస్యనందిత పూలవర్షం కురిపించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ పాదయాత్రలో నివేదిత, పనస శ్రీకాంత్, వినోద్, రామ్మోహన్, కిరణ్, బాల, గంగారామ్, లడ్డూ, పరిమళ్, నరేశ్, మహేశ్, పనస సంతోష్, హ్యాపీ టీమ్, సదానంద్ గౌడ్, చిన్న, సురేఖ, అశోక్, మురళీ యాదవ్, శత్రుఘ్న మధు, సందీప్ పాల్గొన్నారు.



కంటోన్మెంట్ నాలుగో వార్డులో ఇంటింటా సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత

**రెజిమెంటల్‌బజార్‌లో....**

కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో మోండా డివిజన్ రెజిమెంట ల్‌బజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్, శేఖర్ ముదిరాజ్ ,కసిరెడ్డి, సతీష్, క్రిస్టోఫర్, గోపి, శ్రీనివాస్, గౌరీశంకర్, రాము పాల్గొన్నారు.



కంటోన్మెంట్: పికెట్ రాంనగర్‌లో భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత



నాలుగో వార్డు పెద్దబస్తీలో ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు ముద్దు పెడుతున్న చిన్నారి



ఆటో డ్రైవర్‌ను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత



**గెలుపు నీదే బిడ్డా:** నాలుగో వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. లాస్యనందితను ఆశీర్వదిస్తున్న ఓ వృద్ధురాలు



## సంక్షేమ పథకాల కరపత్రంతో ప్రచారం

కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ వార్డు రసూల్‌పురాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. – కంటోన్మెంట్, అక్టోబర్ 20



మారేడ్‌పల్లి: మోండా డివిజన్ కుమ్మరిగూడలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



బొల్లారం: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బొల్లారం తోట ముత్యామ్మ ఆలయంలో శ్రీ మహా సరస్వతీ అలంకరణలో దర్శనం ఇచ్చారు.

## నామాలగుండులో నేడు పద్మారావు ప్రచారం

సికింద్రాబాద్, అక్టోబర్20: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని నామాలగుండులో శనివారం డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రచార పాద యాత్ర ప్రారంభమవుతుందని పార్టీ కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయండి

ఖైరతాబాద్, అక్టోబర్ 20 : తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళితే అదనపు ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారని, ఇరు ప్రభుత్వాలు చర్చించుకొని సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. అంజి రెడ్డి కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రీన్ ట్యాక్స్‌ను పెంచడం వల్ల వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ట్యాక్స్ రద్దు చేయాలన్నారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. దుర్గా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ బారి, లీగల్ సెల్ అడ్వైజర్ ఎం. మదన్ మోహన్, కె. నాగేశ్వర్ రావు, జగన్నాథ్ రెడ్డి, సమ్మిరెడ్డి, సలావుద్దీన్, రవి పాల్గొన్నారు.

## 'ప్రత్యేక కమిషన్ వేయాలి'

ఖైరతాబాద్, అక్టోబర్ 20 : రాష్ట్రంలోని దళిత కుటుంబాల అధ్యయానికి ప్రత్యేక కమిషన్ వేయాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య కోరారు. ఖైరతాబాద్‌లోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన చేయకుండా లెక్కలు తేలవని, దళిత కుటుంబాలు ఎన్ని అభివృద్ధి చెందాయో ఇప్పటి వరకు లెక్కలు లేవన్నారు. ఎస్సీల వర్గీకరణ అగ్రకుల నాయకుల కుట్ర అని, ఎస్సీ జనాభాలో 50 శాతం ఉన్న మాలలకు సమాన హక్కులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మశ్రీ డాక్టర్ పాశికంటి ధనంజయశాస్త్రి ఆచార్యత్వంలో రుద్ర సహిత రాజశ్యామల యాగం, మహాపూల వేడుకలు నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగాయి.–హిమాయత్‌నగర్



బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్